జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి  బుధవారం 1 జూలై 2026  సంపుటి : 16  సంచిక : 321  పేజీలు : 8  వెల : 1/-  RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం విశేషం: కుసుమహారా జయంతి సూర్యోదయం: 5:30 । సూర్యాస్తమయం: 6:32 చంద్రోదయం: 7:44 । చంద్రాస్తమయం: 6:21 తిథి: బహుళ పాడ్యమి ఉ. 6:08 వరకు, తదుపరి విదియ నక్షత్రం: పూర్వాషాఢ ఉ. 6:15 వరకు, తదుపరి ఉత్తరాషాఢ యోగం: ఇంద్రం సా. 4:06 వరకు, తదుపరి వైధృతి కరణం: కౌలవ ఉ. 6:08 వరకు, తదుపరి తైతుల రా. 6:55 వరకు, తదుపరి గరజ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com



# మహిళా సంఘాల రుణాలు పక్కదారి

రంగారెడ్డి : రాష్ట్ర ప్రభుత్వం మహిళలను లక్షాధికారులను చేస్తామన్న హామీ నెరవేరకపోగా.. మహిళా సంఘాల రుణాలు మాత్రం పక్కదారి పడుతున్నాయి. స్త్రీనిధి పథకం కింద మహిళా సంఘాలకిచ్చే రుణాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నా అరికట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నా ఆరోపణలున్నాయి. దీంతో జిల్లాలో ప్రతిరోజూ ఏదో ఒక మహిళా సంఘంలో రుణాల గోల్‌మాల్ వ్యవహారం తెరపైకి వస్తున్నది. సంఘాల్లో ఉన్న మహిళలందరికీ రావాల్సిన రుణాలను కొందరు గుట్టుచప్పుడు కాకుండా అందరి పేర్లతో స్వాహా చేస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పడ్డాయి. ఈ సంఘాలకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా స్త్రీనిధి రుణాలను మంజూరు చేయిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని వీవోఏలు, పట్టణాల్లోని రిసోర్స్‌పర్స న్లు, మహిళా స్వయం సహాయ సంఘాల బాధ్యులు, బ్యాంకర్లతో కుమ్మక్కై ఏండ్లుగా వాడుకలో లేని ఖాతాలు, మహిళా సంఘాల పేరుతో నిధులను కొల్లగొడుతున్నారు. తీసుకున్న రుణాలకు ప్రతినెలా వడ్డీతో కలిపి అసలు చెల్లిస్తున్నా..వాటిని బ్యాంకు ఖాతాల్లో జమ చేయకుండా సొంతానికి వాడుకుంటున్నారు. జిల్లాలో 19,117 స్వయం సహాయ సం ఘాలుండగా వాటిలో 2,01,557 మంది సభ్యులుగా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు సెర్ప్ ద్వారా, పట్టణ ప్రాంతాల్లోని సంఘాలకు మెప్మా ద్వారా రుణాలను అందిస్తారు. ఏటా రూ.700 కోట్ల -రూ. 800 కోట్ల వరకు రుణాలు ఇస్తుంటారు. 2025-26లో పలు బ్యాంకుల నుంచి రూ. 972 కోట్ల రుణాలు మంజూరయ్యాయి.




## బైక్ దొంగతనాల కేసును ఛేదించిన పోలీసులు

బైక్ చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు పాత నేరస్తులు అరెస్టు

నిందితుల వద్ద నుండి ఐదు బైకులు స్వాధీనం.. పరారీలో మరో ఇద్దరి నిందితులు

కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన అత్తాపూర్ పోలీసులు

## కనాజిగూడలో ఆక్రమణలపై సంయుక్త బృందం ప్రత్యేక డ్రైవ్



రోప్ ఆపరేషన్‌లో భాగంగా ట్రాఫిక్ పోలీసు--జీహెచ్ఎంసీ చర్యలు..

రహదారులు, ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యల హెచ్చరిక

## అధికారుల వైఖరిపై బీఆర్ఎస్ ఆగ్రహం

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా



వికారాబాద్

వికారాబాద్ మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ నాయకుల కోసం పనిచేయడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలో కాంగ్రెస్ ఫ్లెక్సీలను తొలగించకుండా.. బీఆర్ఎస్ ఫ్లెక్సీలను ఎందుకు తీసే స్తున్నారని మంగళవారం మున్సిపల్ అధికారులతో వారు వాగ్వాదానికి దిగారు. మున్సిపల్ ఆఫీస్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. వికారాబాద్ పట్టణంలో స్పీకర్ పుట్టిన రోజు వేడుకలు ఉన్నప్పుడు ఫ్లెక్సీలను తొలగించకుండా మాజీ ఎమ్మెల్యే ఆనంద్ జన్మదిన ఫ్లెక్సీలను తీసేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టినరోజు ఫ్లెక్సీలను ముట్టకుం డా కేటీఆర్‌కు సంబంధించినవి ఎందుకు తొలగించారని.. మున్సిపల్ అధికారులకు బీఆర్ఎస్ ఫ్లెక్సీలే కనిపిస్తున్నాయా అని ప్రశ్నించారు. వికారాబాద్ పట్టణంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని వాటిపై దృష్టి సారించాలని హితవు పలికారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ కోసం పని చేయడం సరికాద ని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ వేణుగోపాల్, కౌన్సిలర్ అశోక్, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, అశోక్, గయాజ్, రాజు, రాంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నవీన్, అనంత్‌రెడ్డి, కమాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**నార్సింగిలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, జూన్ 30 (ప్రజా జ్యోతి)** మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట చేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి సర్కిల్ లో మంగళవారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డితో కలిసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమహిళల ఆర్థిక, సామాజిక ఉన్నతే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.మహిళల సాధికారత, వారి ఉన్నతే తెలంగాణ ప్రగతికి అసలైన నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరా మహిళా శక్తి పథకాలు ప్రతి మహిళకూ అండగా నిలుస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. నార్సింగి సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాలకు దాదాపు 14 వేల చీరలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.నియోజకవర్గంలోని మహిళలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాజేంద్రనగర్ పరిధిలో మూసి ప్రక్షాళనలో భాగంగా గండిపేట నుండి బాపు గట్టు వరకు ఫేస్ వన్ లో చేయడం జరుగుతుందని, ఇది నియోజకవర్గంలో ఉన్న మనందరికీ మంచి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, వైస్ చైర్మన్ దశరథ్ యాదవ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, జిహెచ్ఎంసి అధికారులు స్వాతి రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, రాజేశ్వరి, ముఖ్య నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వర్ మొరాయింపు.. రిజిస్ట్రేషన్ శాఖలో క్రయవిక్రయదారుల అవస్థలు



**కుత్బుల్లాపూర్ జూన్ 30(ప్రజా జ్యోతి )** సర్వర్ మొరాయించడంలో రిజిస్ట్రేషన్ శాఖలోని క్రయవిక్రయదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కొంతమంది పెళ్లిళ్లకోసమై మాడ్గేజ్( మోడ్ )లోన్లు తీసుకోవడం అటువంటి వారికి చాలా ఇబ్బంది జరుగుతున్నది పెళ్లిళ్లు ఎలా చేయాలని అని వారికి తీవ్ర మనోవేదన గురి అవుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కూర్చొని ఏడ్చుకుంటూ వెళ్తున్నారు రేపు, మాకు అప్పులు ఎవడిస్తాడు సమయం దాటిపోతే బ్యాంకులు లోన్ ఇవ్వరేమోనని ఆవేదన ప్రైవేట్ వారికి అప్పులు ఎలా కట్టాలి వందలాదిమంది మనోవేదన చెందుతున్నారు అవసరానికి ప్లాటు విక్రయించిన డబ్బులు చేతికి రాని పరిస్థితి దీనిపై రాష్ట్ర ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకొని అందుబాటులో తేవాలని క్రయ విక్రయదర్లు కోరుతున్నారు

# హనుమాన్ టెంపుల్ గోడ ను కూల్చి హిందువుల మనోభావాలను కించపర్చద్దు

**బిజెపి యువమోర్చ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**



**కూకట్ పల్లి, జూన్ 30 (ప్రజా జ్యోతి) :** సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుండి గాజుల రామారం వెళ్ళే ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఎల్లమ్మబండ చౌరస్తాలో ఉన్న హనుమాన్ టెంపుల్ ప్రహరీ గోడను కూల్చడానికి అధికారులు మార్క్ వేసిన సందర్భంగా హిందూ సంఘాల ఆద్వర్యంలో బిజెపి జిల్లా నాయకులు కమలాకర్ రెడ్డి నేతృత్వంలో హనుమాన్ టెంపుల్ ముందు ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో బిజెపి యువమోర్చ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి పాల్గొని టెంపుల్ గోడను కూల్చే ఆలోచనను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు ధనవంతుల ఇండ్లు ఉన్నచోట ఎనబై ఫీట్లు నిరుపేదల నివాసాల వద్ద వంద ఫీట్ల రోడ్డు వెయ్యడం సరైనది కాదు అన్నారు.ఒక వర్గానికి తల్లి ప్రేమ చూపించి మరొక వర్గానికి సవితి ప్రేమ చూపించి హనుమాన్ టెంపుల్ గోడను కూల్చేయడం హిందువుల మనోభావాలను కించపర్చినట్టే అన్నారు. ఎమ్మెల్యే కావాలని కక్షతోటి టెంపుల్ గోడను కూల్చడంలో ఆంతర్యమేమిటో హిందువులకు చెప్పాలి అని అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్ణయాన్నే వెనుకకు తీసుకొని దేవాలయాన్ని కాపాడాలి అన్నారు. హిందువుల మనోభావాలను కాపాడాలని బిజెపి రాష్ట్ర నాయకులు కేశవ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామరాజు, దుర్గ ప్రసాద్, కృష్ణం రాజు, నరసింహ చారి, రాజు, వెంకటస్వామి, శ్రీనివాస్ రెడ్డి, తిరునగరి శ్రీనివాస్, రమేష్, సంతోష్, ప్రవీణ్, రాహుల్, నరసింహ, శ్రీను, భరత్, బాలు, అంజి,మురళి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ కూకట్‌పల్లి అధ్యక్షుడిగా వెంకటరెడ్డి యక్కంటి

**నూతన కార్యవర్గానికి సభ్యుల ఘన సన్మానం**



**కుత్బుల్లాపూర్ జూన్ 30** సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలిచిన లయన్స్ క్లబ్ కూకట్‌పల్లి 2026--27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. క్లబ్ అధ్యక్షుడిగా ప్రముఖ సామాజిక సేవకుడు వెంకటరెడ్డి యక్కంటి (ఐస్ క్రీమ్) ఎన్నిక కాగా, కార్యదర్శిగా శ్రీనివాస రెడ్డి గువ్వల, కోశాధికారిగా కె. శ్రీనివాస రెడ్డి ఎన్నికయ్యారు. రీజనల్ చైర్‌పర్సన్ సంతోష్ కుమార్ నల్లా పర్యవేక్షణలో, ప్రస్తుత అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్య పద్ధతిలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటరెడ్డి యక్కంటి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, పేదలకు అవసరమైన సహాయం, యువతకు సేవా కార్యక్రమాలు వంటి సామాజిక కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని చెప్పారు. సభ్యులందరి సహకారంతో క్లబ్ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

అనంతరం క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గ సభ్యులను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన నాయకత్వంలో లయన్స్ క్లబ్ కూకట్‌పల్లి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములైన పలువురు ప్రముఖులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. కూకట్‌పల్లి ప్రాంతంలో విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని ఆకాంక్షించారు.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు

**వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలి**

**సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయాలి**

**సహజ మరణానికి రూ.5 లక్షలకు పెంచాలి**

**సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**



**కూకట్ పల్లి, జూన్ 30 (ప్రజా జ్యోతి) :** భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో లో కూకట్ పల్లి లో నిరసన అనంతరం కూకట్ పల్లి తహసిల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తాసిల్దార్ జ్యోతి కీ సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ మూడు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 12ను జూలై తేది: 22-07-2025న విడుదల చేసింది. జీఓ విడుదల చేసిన వెంటనే ట్రెయిల్ బ్లైజర్ అనే బ్రోకర్స్ సంస్థ ద్వారా రూ.346 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు బదిలీ చేశారు. కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేని సిఎసి సి హెల్త్ టెస్టులు చేస్తూ రూ.750 కోట్లకు పైగా ఆ సంస్థకు ఇచ్చి వెల్ఫేర్ బోర్డు సెస్సు నిధులు దుబారా చేశారు. కేంద్ర చట్టం, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు, సిఎస్సి సంస్థకు వందల కోట్లు కట్టబెట్టడం దుర్మార్గం అని అన్నారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి వారి నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులను ఖర్చు చేయాలి. కానీ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించకుండా ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములను అప్పగించి పేద నిర్మాణ కార్మికుల నోట్లో మట్టిగొడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2009 నుండి 2025 వరకు బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులు 28 లక్షల 50 వేల మంది ఉండగా, 16 లక్షల మందిని మాత్రమే రెన్యువల్ చేసి ఒక్కొక్క కార్మికుడికి ప్రీమియం రూ.2,309/- ల చొప్పున 15 లక్షల మంది కార్మికులకు రూ.346.36 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టారు. 2025 జూలై 24 నుండి ఇప్పటివరకు ఇన్సూరెన్స్ కంపెనీ వారు కార్మికులకు చెల్లించిన నష్టపరిహారాలు రూ.140 కోట్లు మాత్రమే. సుమారు రూ.200 కోట్లు ఇన్సూరెన్స్ కంపెనీలకు మిగిల్చారు. బోర్డు నుండి డేటా ఇవ్వలేదని సాకు చూపి వేలాది మంది కార్మికులకు నష్టపరిహారాలు ఇవ్వకుండా ఆఫీసుల చుట్టూ తిప్పుకొని వందల కోట్లు ఇన్సూరెన్స్ కంపెనీలు దోచుకున్నాయి. 13 లక్షలకు పైగా కార్మికుల కార్డులు రెన్యువల్ చేయకుండా వారికి అన్యాయం చేస్తున్నారు. వివాహ కానుక, ప్రసూతి కానుక, హాస్పిటల్ ఖర్చులు, దహన సంస్కారాల ఖర్చుల వంటి తదితర స్కీములను ప్రభుత్వం, బోర్డు అధికారులు అనేక కారణాలు చూపి కార్మికులకు అందకుండా చేస్తున్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలకు నిధులు సకాలంలో విడుదల చేయకుండా, కొత్త సంక్షేమ పథకాలు పెట్టకుండా ప్రభుత్వం బోర్డు నిధులను దుబారా చేస్తున్నది. కావున ప్రభుత్వం వెంటనే ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన రద్దు చెయ్యాలి కార్మికుల ను ఆదుకోవాలి వారికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి, సహజ మరణ కార్మికులకు 5లక్ష లు వెల్ఫేర్ బోర్డు నుండి ఇవ్వాలి అని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో భవన నిర్మాణ సంఘం, కూకట్ పల్లి మండల కార్యదర్శి బి. రాములు, సమ్మయ్య, మోహన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమాన్ని పరిశీలించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 30(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 295వ డివిజన్ బౌరంపేట్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ - ఎస్ ఐ ఆర్ )ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బూత్ లెవెల్ అధికారులతో (బి ఎల్ ఓ లు) కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ఓటరు నమోదు ప్రక్రియను బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో ఖచ్చితత్వం ఉండేలా అవసరమైన వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు.ప్రజలు బీఎల్ఓల ద్వారా అందించే ఎన్యుమరేషన్ ఫారమ్‌లను సక్రమంగా నింపి సమర్పించాలని, ముఖ్యంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని పేర్కొన్న ఆయన, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం మత్తు.. కుటుంబ కలహాలు..

**చివరికి ఉరి -- బాలానగర్‌లో విషాదంలి**



బాలానగర్, జూన్ 30 (ప్రజా జ్యోతి) : సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హరిజన బస్తీలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికులను కలచివేసింది. కుటుంబ కలహాల నేపథ్యంలో 28 ఏళ్ల యువకుడు టేక్మాల్లా శ్రీకాంత్ తన నివాసంలో కుటుంబ కలహాల కారణంగా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఘటన ఎలా జరిగింది? పోలీసుల వివరాల ప్రకారం, శ్రీకాంత్ ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తూ భార్య యామిని, నాలుగేళ్ల కుమారుడితో కలిసి హరిజన బస్తీలో నివసిస్తున్నాడు. అయితే అతనికి మద్యం సేవించే అలవాటు ఉండటంతో తరచూ ఇంట్లో భార్య, కుటుంబ సభ్యులతో వాగ్వాదాలు జరిగేవని పోలీసులు తెలిపారు. సోమవారం రాత్రి కూడా మద్యం మత్తులో ఇంటికి వచ్చిన శ్రీకాంత్ భార్య, అత్తతో మరోసారి గొడవకు దిగాడు. ప్రతిరోజూ మద్యం సేవించి కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టవద్దని అత్త మందలించడంతో వివాదం మరింత తీవ్రమైంది. దీంతో భార్య యామిని, ఆమె తల్లి ఆ రాత్రి పక్కింట్లో నిద్రించారు. ఈ మేరకు ఉదయం కనిపించిన విషాద దృశ్యం మంగళవారం ఉదయం సుమారు 6:30 గంటలకు భార్య ఇంటికి వచ్చి చూడగా, శ్రీకాంత్ ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే స్థానికుల సహాయంతో అతడిని కిందకు దించి ఆస్పత్రికి తరలించినప్పటికీ, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య యామిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ ఘటన జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నట్లు బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపారు. దర్యాప్తు పూర్తయ్యాక పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. యుక్త వయసులోనే శ్రీకాంత్ మృతి చెందడం స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. చిన్నారి కుమారుడిని, కుటుంబాన్ని వదిలి అతడు అకాలంగా మృతి చెందడంతో బంధువులు, స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు. ఆత్మహత్య అనేది ఏ సమస్యకూ పరిష్కారం కాదు. మీరు లేదా మీకు తెలిసిన ఎవరైనా తీవ్రమైన మానసిక ఒత్తిడి, నిరాశ లేదా ఆత్మహత్య ఆలోచనలతో బాధపడుతుంటే, కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా మానసిక ఆరోగ్య నిపుణులను వెంటనే సంప్రదించండి. సమయానికి అందే సహాయం ప్రాణాలను కాపాడగలదు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రత తగ్గింపుపై బీఆర్ఎస్ ఆగ్రహం

కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో వ్యవహరిస్తోందని ఆరోపణ

భద్రతను వెంటనే పునరుద్ధరించాలని షాబాద్ ప్రవీణ్ డిమాండ్



**మొయినాబాద్, జూన్ 30 (ప్రజా జ్యోతి)** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మొయినాబాద్ మున్సిపాలిటీకి చెందిన షాబాద్ ప్రవీణ్ కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రతను తగ్గించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పీడిత వర్గాల గొంతుకగా నిలుస్తున్న నాయకుడికి భద్రతను తగ్గించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రజల్లో విస్తృత ఆదరణ పొందిన నాయకుడని, అలాంటి పరిస్థితుల్లో ఆయనకు ఉన్న ముప్పును దృష్టిలో పెట్టుకుని భద్రతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా భద్రతను తగ్గించడం రాజకీయ కక్షసాధింపు చర్యగా కనిపిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం నాయకుల భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, ప్రజాస్వామ్యంలో ప్రతి ప్రజాప్రతినిధి, రాజకీయ నాయకుడి రక్షణ ప్రభుత్వ బాధ్యత అని షాబాద్ ప్రవీణ్ స్పష్టం చేశారు. భద్రతా అంశాలను రాజకీయ కోణంలో చూడకుండా, భద్రతా సంస్థల సూచనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకునే ముందు ప్రభుత్వం స్పందించి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు పూర్తి స్థాయి భద్రతను వెంటనే పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా నాయకుల భద్రతను రాజకీయాలకు అతీతంగా పరిగణించి, అవసరమైన రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా తన నిరసనను కొనసాగిస్తుందని షాబాద్ ప్రవీణ్ తెలిపారు.

# ఏడవ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి..!

వార్డు సభ్యులు శివగళ్ల సురేష్



**నందిగామ, జూన్ 30(ప్రజాజ్యోతి):** నందిగామ మండల కేంద్రంలోని ఏడవ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని వార్డు సభ్యులు శివగల సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో వీధిలైట్లు, అండర్ డ్రైనేజ్, తాగునీరు, సిసి రోడ్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ సహకారంతో కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాల తో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజా ప్రభుత్వశీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థుల సమస్యలపై ఎన్ఎస్‌యూఐ పోరాటం

ఎన్ఎస్‌యూఐ నాయకుడు ఎండి సమీరుద్దీన్



**చేవెళ్ల, జూన్ 30(ప్రజా జ్యోతి):** విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్ఎస్‌యూఐ నిరంతరం పోరాడుతుందని ఎన్ఎస్‌యూఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యుడు ఎండీ సమీరుద్దీన్ తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని బీజేఆర్ పారామెడికల్ కళాశాలను సందర్శించిన ఆయన విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సమీరుద్దీన్ మాట్లాడుతూ.. ఎన్ఎస్‌యూఐ విద్యార్థుల హక్కులు, విద్యా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘమని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, సమస్యల పరిష్కారంపై ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని తెలిపారు. కళాశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మండల సభ్యులు ఎండీ ఇర్ఫాన్, జావీద్, అజర్, సాయి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్‌పీ భద్రతపై భారాస ఆందోళన

– నేడు భారీ శాంతియుత నిరసనకు పిలుపు



**చేవెళ్ల జూన్ 30(ప్రజా జ్యోతి):** మాజీ ఐపీఎస్ అధికారి, భారాస నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ప్రభుత్వం భద్రత తగ్గించిన నిర్ణయాన్ని నిరసిస్తూ నేడు శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు భారాస సీనియర్ నాయకులు చందు జీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా నాయకుల భద్రత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల కంటెస్టెడ్ ఎంపీ, భారాస రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ విజయార్య క్షత్రియ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా, కులమత భేదాలు లేకుండా ప్రజా సంఘాలు, సామాజిక సంస్థలు, యువజన సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, రాజ్యాంగ పరిరక్షకులు, డాక్టర్ ఆర్ఎస్‌పీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని తాండూర్, వికారాబాద్, పరిగి, చేవెళ్ల, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మహేశ్వరం, కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు.

# 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో పాల్గొన్న బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 30 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ మంగళవారం బి ఎల్ ఓ రాధిక తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు. అనంతరం అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ, "18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సిద్ధులు, శ్రీనివాస్, సాగర్, నరేందర్ ప్రసాద్, రమణ, భాష, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో జోరుగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక

కోడిచెర్ల కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చంద్రశేఖర్ రెడ్డి



**కొత్తూర్ జూన్ 30 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని కొడిచెర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామ నూతన కమిటీ వేశారు. గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చంద్రశేఖర్ రెడ్డి,ఉపాధ్యక్షుడిగా సిహెచ్ శ్రీధర్,గౌరవ అధ్యక్షుడిగా బైండ్ల వంశి,ప్రధాన కార్యదర్శిగా మంగలి శివ,కార్యదర్శిగా దాసరి ప్రభాకర్,సహ కార్యదర్శిగా శ్రీకాంత్ యాదవ్,ప్రచార కార్యదర్శిగా కే కృష్ణారెడ్డి, కోశాధికారిగా ఎం దేవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన గ్రామ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తారని ఆయన అన్నారు.నాకు అవకాశం ఇచ్చినందుకు మండల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి,సిహెచ్ నవీన్, మల్లికార్జున్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి, మోహన్ రెడ్డి,రాఘవేందర్ రెడ్డి,శ్రీకాంత్, కుమార్,నిఖిల్,మహేందర్,శ్రీధర్, మైపాల్ రెడ్డి,నరసింహ,శ్రీకాంత్, సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఏవీబీ పురం స్థానికుల సమస్యలను ప్రభుత్వ అధికారులు వెంటనే పరిష్కరించాలి

జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 30 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఏవీబీ పురం వాసుల పిలుపు మేరకు నియోజక వర్గం జనసేన పార్టీ కంటెస్ట్ ఎంఎల్ఏ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కాలనీ వెళ్లి ప్రెసిడెంట్ సింహాద్రి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రావు, స్థానికులు తో కలిసి కాలనీ లో తిరుగుతూ అక్కడ నివాసం ఉంటున్న వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఏవీబీ పురం లో మోరీలు నిత్యం పొంగుతున్నాయని, వర్షకాలం మరి ఎక్కువ సమస్యగా ఉందని, సుమారు వంద కుటుంబాలు నివాసం ఉంటున్న సెంట్ రిటా హై స్కూల్ వెనుక, రోడ్ నంబర్ - 11 లో మంజీర, డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం బాధాకరం అని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించి నివాసులకు ఊరట నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, శివశంకర్ కాలనీ ఆర్. వాసు,గోవింద్, లక్ష్మీనారాయణ, బాబూరావు, భాస్కర్ రావు, తిరుపతి, ప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఉద్యోగికి..ఉద్యోగ విరమణ తప్పనిసరి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు మున్సిపల్ కమిషనర్ బాలాజీకి ఘన వీడ్కోలు

కమిషనర్ బాలాజీకి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ తోపాటు పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కొత్తూర్ జూన్ 30 (ప్రజా జ్యోతి)** ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పక ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీ లో మున్సిపల్ కమిషనర్ బాలాజీ పదవీ విరమణ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,కౌన్సిలర్స్ పదవి కాలం పూర్తయిన సందర్భంగా వారికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఉద్యోగ విరమణ అనంతర జీవితంలో ఆరోగ్యంగా,ఆనందంగా ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ బాలాజీని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ చైర్ పర్సన్ మాట్లాడుతూ..గడచిన ఐదు సంవత్సరాలల్లో ప్రజలకు తమ వంతు సేవలు అందించామని, వారికి సహాయ సహకారాలు అందించిన అధికారులకు, నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాలకవర్గమంతా సమష్టిగా మునిసిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించారని మాజీ చైర్‌పర్సన్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ చంద్రకళ రాజేందర్ గౌడ్, కోస్గి శ్రీనివాస్,జయమ్మ జనార్దన్ చారి, వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్, కర్ణ శ్రీ సుదర్శన్ గౌడ్,బ్యాగరి ప్రసన్న లత యాదయ్య,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,సీఐ నర్సయ్య, వైద్యాధికారి దీప్తి,సర్పంచులు కొమ్ము కృష్ణ,అశోక్, మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్,వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు మున్సిపాలిటీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి నర్సింహులు సేవలు మరువలేనివి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

పదవి విరమణ పొందిన కార్యదర్శి నరసింహులును సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్



**కొత్తూర్ జూన్ 30 (ప్రజా జ్యోతి)** పంచాయతీ కార్యదర్శి నర్సింహులు సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తూరు మండలంలోని ఇములనర్వ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నర్సింలు పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ హాజరై పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వారు గ్రామానికి చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి,ఎంఈఓ విజయలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగారం సురేష్ గౌడ్,విష్ణు నాయక్,కోడిచర్ల తాండ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాము నాయక్,జైపాల్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# బోనాల సందర్భంగా దేవాలయాల వద్ద మౌలిక వసతులు కల్పించాలి

శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్

శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్లో దేవాలయాల వద్ద మౌలిక వస్తువులు కల్పించాలని డిప్యూటీ కమిషనర్ సుమన్ రావుకు వినతి



**రాజేంద్రనగర్, జూన్ 30 (ప్రజా జ్యోతి)** బోనాల సందర్భంగా దేవాలయాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆషాడం బోనాలు వస్తున్న సందర్భంగా శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని 118, 119 శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్లో దేవాలయాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మంగళవారం శంషాబాద్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ సుమన్ రావుకు శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తో కలిసి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయాల వద్ద శుభ్రపరచి, శానిటేషన్ చేసి వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. దేవాలయాలకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, దేవాలయానికి సీట్ లైన్లతో అందంగా ముస్తాబు చేయాలని కోరారు. దేవాలయాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిహెచ్ఎంసి సిబ్బందిని అందుబాటులో ఉంచి సానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎప్పటికప్పుడు దేవాలయ చుట్టుపక్కల ప్రాంతాల్లో శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ మాజీ కౌన్సిలర్లు ఆయిల్ కుమార్, శ్రీకాంత్ యాదవ్,నాయకులు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పవన్ గౌడ్,టిడిపి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజన్ 2.0 ప్రకటించిన హిందుస్థాన్ జింక్ లిమిటెడ్



**హైదరాబాద్, జూన్ 30 (ప్రజా జ్యోతి) :** హిందుస్థాన్ జింక్ లిమిటెడ్(హెచ్‌జెడ్ఎల్) 60వ వార్షిక సాధారణ సమావేశంలో 'హెచ్‌జెడ్ఎల్ విజన్ 2.0'ను మరోసారి ప్రకటించినట్లు సంస్థ చైర్‌పర్సన్ ప్రియా అగర్వాల్ హెబ్బర్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో ఉత్పత్తి సామర్థ్యాన్ని 1.1 మిలియన్ టన్నుల నుంచి 2 మిలియన్ టన్నులకు పెంచేందుకు రూ.40-50 వేల కోట్ల క్యాపెక్స్ ప్రణాళికను సంస్థ రూపొందించిందని తెలిపారు. అనుబంధ సంస్థ హిందూ మెటల్ ఎక్స్‌ప్లరేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా టంగ్‌స్టన్, పొటాష్, అరుదైన భూ మూలకాల ఖనిజ బ్లాక్‌లను సొంతం చేసుకుని కీలక ఖనిజాల రంగంలో విస్తరిస్తోందని చెప్పారు. అలాగే త్రిపుర గ్రూప్, సీఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్ భాగస్వామ్యంతో జింక్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తోందన్నారు. 2027-28 నాటికి విద్యుత్ అవసరాల్లో 70 శాతం పునరుత్పాదక ఇంధన వనరుల నుంచి సమకూర్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

# భరత్ నగర్‌లో డ్రైనేజీ సమస్యపై మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తక్షణ స్పందన

ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో పరిష్కరిస్తా: తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 30 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ భరత్ నగర్ కాలనీ వివేకానంద స్కూలు వీధిలో డ్రైనేజీ అవుట్ ఫ్లో సమస్య ఉందని స్థానికులు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి వాటర్ వర్క్స్ అధికారులను పిలిపించి సమస్య తీవ్రతను వివరించారు. వర్షాకాలం కావడంతో కుండపోత వర్షం కురిస్తే ఆ ప్రాంతం మొత్తం జలమయం అవుతుందని, సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించి స్థానికులకు సమస్యను నుంచి ఉపశమనం కలిగించాలని వారికి సూచించారు. దీనికి సానుకూలంగా స్పందించిన వాటర్ వర్క్స్ డి.జి.ఎం చంద్రశేఖర్ వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించినందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుకారాం, శ్రీనివాస్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ లో బైక్ దొంగతనాల కేసును చేదించిన పోలీసులు

**బైక్ చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు పాత నేరస్తులు అరెస్టు**

**నిందితుల వద్ద నుండి ఐదు బైకులు స్వాధీనం**

**పరారీలో మరో ఇద్దరి నిందితులు**

**కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన అత్తాపూర్ పోలీసులు**




**రాజేంద్రనగర్, జూన్ 30 (ప్రజా జ్యోతి)** బైకు దొంగతనాల కేసును చేదించి ఇద్దరు నేరస్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 5 బైకులను స్వాధీనం చేసుకున్న ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్టు తెలిపారు. అత్తాపూర్ సిఐ నాగేశ్వరరావు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాజు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లిలోని 295 పిల్లర్ వద్ద తన రెస్టారెంట్ వద్ద తన రాయల్ ఎన్ఫీల్డ్ (టీఎస్ 07 ఖదీ 4061) బైకు పోయిందని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమని, సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించడం జరిగిందని, ఫుల్ బాగ్ హైదరాబాద్ కు చెందిన (ఏ1) మహమ్మద్ షానవాజ్, శాలిబండ చార్మినార్ ప్రాంతానికి చెందిన (ఏ2) మహమ్మద్ మొహినుద్దీన్ ఇద్దరిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఏ1 మహమ్మద్ షానావాజ్ ఏ4 ఫర్వాన్ నిందితులు ఇద్దరు కలిసి శివరాంపల్లి వద్ద బైకును చోరీ చేయడం జరిగిందన్నారు. నిందితులో పాత నేరస్తులు గతంలో పలు దొంగతనాల కేసులలో జైలు జీవితం గడిపి వచ్చారు అయితే చెడు వ్యసనాలకు అలవాటు పడి, సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో దొంగతనాలను పాల్పడేవారు. గత జూన్ 25వ తేదీ తెల్లవారుజామున కాటేదానికి చెందిన నరసింహ తన రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ను శివరాంపల్లి పిల్లర్ నెంబర్ 295 వద్ద ఉన్న తన రెస్టారెంట్ ముందు పార్కు చేసి తన వ్యక్తిగత పనిపై బయటకు వెళ్ళాడు దీనిని గమనించిన ఏ4 ఫర్వాన్ వెంటనే ఏ1 మహమ్మద్ షానవాజ్,ఏ2 మహమ్మద్ మోహినుద్దీన్,ఏ3 కింగ్ కాలనీ శాస్త్రపురానికి చెందిన నూర్ కు సమాచారం అందించాడు వెంటనే ముగ్గురు నిందితులు గతంలో బేగం బజార్లో దొంగిలించిన తెల్లటి యాక్టివా స్కూటీపై అక్కడికి చేరుకున్నారు అనంతరం ఏ1 మహమ్మద్ షానవాజ్ రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ లాక్ విరగొట్టి దొంగిలించగాఏ2 మహమ్మద్ మోహినుద్దీన్,ఏ3 నూర్ లు ఆ బైకుకు టోయింగ్ చేస్తూ వారి పోవడానికి సాయం చేశాడు. ఆ తర్వాత అమ్మే ఉద్దేశంలో ఏ1 మహమ్మద్ షానావాజ్ ఆ బైకులు తన ఇంట్లో దాచాడు. ఏ1 మహమ్మద్ షానావాజ్,ఏ2 మహమ్మద్ మోహినుద్దీన్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 5 బైక్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కేసులు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరిగిందని తెలిపారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు ఏ3 నూర్,ఏ4 ఫర్వాన్ ల కొరకు గాలిస్తున్నామని అన్నారు. బైక్ చోరి కేసులో ప్రతిభ కనబరిచిన పోలీసులను అభినందించి వారికి తగిన బహుమతులు అందజేశారు.

# కనాజిగూడలో ఆక్రమణలపై సంయుక్త బృందం ప్రత్యేక డ్రైవ్

**రోప్ ఆపరేషన్‌లో భాగంగా ట్రాఫిక్ పోలీసు--జీహెచ్ఎంసీ చర్యలు..**

**రహదారులు, ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యల హెచ్చరిక**



**అల్వాల్, జూన్ 30 (ప్రజా జ్యోతి)** రహదారులపై ట్రాఫిక్ రద్దీని తగ్గించి, పాదచారులకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు మల్కాజిగిరి కమిషనరేట్ ఆధ్వర్యంలో రోప్ ఆపరేషన్‌లో భాగంగా మంగళవారం కనాజిగూడ ప్రాంతంలో ప్రత్యేక ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ శ్రీమతి సుమతి ఆదేశాలు, డీసీపీ ట్రాఫిక్-1 శ్రీ రాహుల్ రెడ్డి సూచనల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి త్రిముల్ఘెర్రీ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు నాయకత్వం వహించారు. జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్-2 డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్, టౌన్ ప్లానింగ్ అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి, ఆల్వాల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హరిలాల్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. డ్రైవ్‌లో భాగంగా రహదారులు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్న అక్రమ నిర్మాణాలు, తాత్కాలిక షెడ్లు, ఇతర అడ్డంకులను సంయుక్త బృందం తొలగించింది. దీంతో ట్రాఫిక్ రాకపోకలు మరింత సులభంగా సాగేందుకు మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఫుట్‌పాత్‌లు, రహదారులను ఆక్రమించడం చట్టవిరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు, వ్యాపారులు, వీధి వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరించి రహదారులు, ఫుట్‌పాత్‌లను ఆక్రమణల రహితంగా ఉంచాలని, ట్రాఫిక్ క్రమశిక్షణ పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి తోడ్పడాలని ఆల్వాల్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కథనానికి మరింత ఆకర్షణీయమైన, పత్రిక స్థాయి బోల్డ్ హెడ్‌లైన్స్ కూడా రూపొందించగలను.

# నిరుద్యోగ యువతకు అండగా భరోసాగా..నిలుస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**తలకొండపల్లి పట్టణ కేంద్రంలో విజయవంతంగా ముగిసిన 70 రోజుల ఉచిత పోలీస్ ఎస్ఐ, కానిస్టేబుల్ శిక్షణ తరగతులు.**





**తలకొండపల్లి జూన్30 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి పట్టణ కేంద్రంలో గత 70 రోజులుగా నిర్విరామంగా కొనసాగిన ఉచిత పోలీస్ ఎస్ఐ,కానిస్టేబుల్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మంగళవారం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న అభ్యర్థులను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాబోయే పోలీస్ నియామక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. శిక్షణతో పాటు క్రమశిక్షణ,పట్టుదల, ఆత్మవిశ్వాసమే విజయానికి పునాదులని పేర్కొంటూ,ప్రతి అభ్యర్థి లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం ఉపాధి మాత్రమే కాదని,ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే బాధ్యతతో పాటు సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశమని అన్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రణాళికాబద్ధమైన చదువు,శారీరక దృఢత్వం,సమయపాలన,నిరంతర సాధన ఎంతో ముఖ్యమని తెలిపారు. అపజయాలను చూసి నిరుత్సాహపడకుండా,ప్రతి ప్రయత్నాన్ని విజయానికి మార్గంగా మలుచుకోవాలని యువతకు సూచించారు. గత 70 రోజులుగా శిక్షణ తరగతులను క్రమం తప్పకుండా సద్వినియోగం చేసుకున్న అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం,నైపుణ్యాలు వారి ఉద్యోగ సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో "స్కిల్ ఫ్యాక్టరీ" ద్వారా ఎఐ,ఐటి భాషా నైపుణ్యాలు,ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి,కల్వకుర్తి నియోజకవర్గ యువతకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు."ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగి" అనే లక్ష్యంతో తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని,యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. శిక్షణ పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ..ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందించడంతో పాటు ఉచిత స్టడీ మెటీరియల్ కూడా అందించి తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ తమ ప్రభుత్వ ఉద్యోగ లక్ష్య సాధనకు ఎంతో ఉపయోగపడిందని,భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని కోరారు. ఖర్చుతో కూడిన ఈ శిక్షణ తరగతులను మారుమూల గ్రామీణ యువతకు అందరికి అందుబాటులోకి తెచ్చి ఉద్యోగాల సాధనలో మన నియోజకవర్గ యువతకు దిక్సూచిగా మారిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. అధ్యాపకులు విశ్వనాథ్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యాదయ్య,విజయ్ కుమార్‌లతో పాటు శిక్షణ పొందిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెంజర్ల కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా దేశాల రమేష్..!



**నందిగామ, జూన్ 30(ప్రజాజ్యోతి):** కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా దేశాల రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. మాజీ జెడ్పీటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, సర్పంచ్ జగన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఈరోజు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శ్రీ వెలుగొండ శ్రీరాములు గారు డిస్ట్రిక్ సర్వే ఆఫీసర్ గా పదవి విరమణ




చెందుతున్న కార్యక్రమంలో భాగంగా టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్. మాట్లాడుతూ ఉద్యోగులు సర్వీస్ లో వచ్చిన రోజే రిటైర్మెంట్ డే కూడా రాశి ఉంచుతారు దాని క్రమంలోనే శ్రీరాములు గారి పదవి విరమణ ఉత్సవంలో చాలామంది అధికారులు ఉద్యోగులు పాల్గొని హైదరాబాద్ జిల్లాకు సర్వే డిపార్ట్మెంట్ చేసిన సేవలు అన్నిటిని కూడా గుర్తు చేసుకుంటూ రాబోయే రోజుల్లో ఇంకా మంచి ఆరోగ్యము ఆయుష్షు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో. జైపాల్ రెడ్డి. భీమ్ రెడ్డి. ప్రశాంత్. వెంకటరెడ్డి. మల్లేష్. బుచ్చన్న పాల్గొన్నారు

## అండర్-14 జోనల్స్‌లో మెరిసిన మునగనూరు బాలుడు




**అబ్దుల్లాపూర్ మెట్ జూన్ 30 (ప్రజాజ్యోతి)** పీర్జాదిగూడలోని బాబురావు సాగర్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించిన సీఐఎస్‌సీఈ జోనల్ స్థాయి అండర్-14 క్రికెట్ టోర్నమెంట్‌లో అబ్దుల్లాపూర్ మెట్ మునగనూరు గ్రామానికి చెందిన ఎస్. నిహాల్ రెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకున్నాడు. దాదాపు 15 పాఠశాలలు పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో నిహాల్ తన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. బౌలింగ్‌లో అద్భుతంగా రాణించిన నిహాల్, రెండు ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 4 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్‌లోనూ మెరుపులు మెరిపించిన నిహాల్, కేవలం 6 బంతుల్లోనే 16 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతడి అద్భుత ప్రదర్శనతో జట్టుకు విజయాన్ని అందించడంలో ప్రధాన పాత్ర పోషించాడు. నిహాల్ ప్రతిభను కోచ్ చంద్రశేఖర్‌తో పాటు పాఠశాల యాజమాన్యం, పీటీ ఉపాధ్యాయులు నవాజ్, క్రాంతి, రవి, అరుణ్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో నిహాల్ మరిన్ని విజయాలు సాధించి రీజనల్ స్థాయిలోనూ సత్తా చాటాలని కోరుకున్నారు.

## ఓబీసీ డిపార్ట్మెంట్ అబ్జర్వర్ గా సుధాకర్ నియామకం

**ఉత్తర్వులు జారీ చేసిన టీపీసీసీ చైర్మన్, కన్వీనర్లు**



**యాచారం, జూన్ 30 (ప్రజాజ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా టిపిసిసి ఓబీసీ డిపార్ట్మెంట్ అబ్జర్వర్ గా వరికుప్పల సుధాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఒబిసి చైర్మన్, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఓబీసీ కన్వీనర్లు డాక్టర్ కేతూరి వెంకటేష్, జూలూరి ధనలక్ష్మి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్విరామంగా పనిచేస్తూ బీసీల ఐక్యత, బీసీల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే బిసిలకు అన్ని వర్గాల ప్రజకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజాప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డీ సారథ్యంలో సంక్షేమ పథకాల లబ్ధి అర్హులందరికీ చేరువయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి, ఇతర టీపీసీసీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# 'సర్' పారదర్శక అమలుకు అందరూ కృషిచేయాలి



**తలకొండపల్లి జూన్30 (ప్రజాజ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను పారదర్శకంగా చేపట్టాలని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ చెన్నకేశవులు అన్నారు.మంగళవారం తలకొండపల్లి మండలంలోని చీపునుంతల గ్రామంలో 23వ బూత్ లో ఓటర్లకు బిఎల్ఓలు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీని ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...బిఎల్ఓలు వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎన్యూమరేషన్ పత్రాలను ఓటర్లకు పంపిణీ చేసి వివరాలు సక్రమంగా నమోదు చేయాలన్నారు.ఓటర్ల జాబితాల సవరణలో ఎటువంటి లోపాలు,అవకతవకలు లేకుండా చూడాలని,అన్ని రాజకీయ పార్టీలను సమానంగా పరిగణించి చట్టాలు,నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓ జి.పుష్ప,నాయకులు,యువకులు తదితరులు ఉన్నారు.

# వెంకటాపూర్‌లో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



**తలకొండపల్లి జూన్30 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కామినేని హాస్పిటల్ ఎల్బీనగర్ వారి సహకారంతో మంగళవారం గ్రామంలో ఉన్న ప్రజలకు బీపీ,షుగర్ మరియు కంటికి సంబందించిన పరీక్షలు ఉచితంగా అందించడం జరిగింది.జ్వరం ,జలుబు,బలానికి ,నొప్పులకు సంబందించిన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం సర్పంచ్ బూజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి యొక్క సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.అదేవిధంగా వివిధ సమస్యలు ఉన్న గ్రామ ప్రజలు అవకాశాన్ని వినియోగించుకుని తగిన సూచనలు,రోగాలకు ఉచితంగా మందులు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి చంద్రశేఖర్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొనడం జరిగింది.

# మాజీ మంత్రిని కలిసిన తలకొండపల్లి బిఆర్ఎస్ నేతలు



**తలకొండపల్లి జూన్30 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర మాజీ హోంశాఖ,మాజీ విద్యాశాఖ మంత్రివర్యులు,ప్రస్తుత మహేశ్వరం శాసనసభ సభ్యులు సబితా ఇంద్రారెడ్డిని అలాగే రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిని,మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ సమక్షంలో మంగళవారం చీపునుంతల గ్రామ ఉప సర్పంచ్ గుమ్మడి రాజు,వార్డు సభ్యులు జీనుకుంట్ల రాజు,నాయకులు గోసికే మధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజా సమస్యలు,అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజా సంక్షేమ అంశాలపై సంక్షిప్తంగా చర్చించినట్లు వారు పేర్కొన్నారు..

# పిసిసి లేబర్ సెల్ నూతన నియమకాలు

టిపిసిసి లేబర్ సెల్ ఇంచార్జ్ సంగిశెట్టి జగదీశ్వర్ రావు ఛైర్మన్ రాంబాగ్ ప్రకాష్ గౌడ్ ఆదేశాలు



**శేరిలింగంపల్లి,జూన్ 30 (ప్రజాజ్యోతి):**టిపిసిసి రాష్ట్ర లేబర్ సెల్ వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి నివాసంలో నూతన నియామకాలను శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్ నేతృత్వంలో మాదాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షురాలుగా ఎన్ శ్రీజరెడ్డి, ఉపాధ్యక్షురాలుగా శశిరేఖ,చందానగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలుగా నాజియా బేగం,మాదాపూర్ డివిజన్ సెక్రటరీలుగా మోహన్,చైతన్యలకు నియామక పత్రాలను అందజేశారు..ఈ యెక్క కార్యక్రమంలో జీహెచ్ఎంసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి చందానగర్ డివిజన్ అధ్యక్షురాలు పి.శాంత,ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు జి.రవి,మియాపూర్ డివిజన్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియామక పత్రాలు తీసుకున్న నాయకులు, నాయకురాళ్ళు మా మీద నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పగించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగించుకోవాలి

మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్, జూన్ 30 (ప్రజా జ్యోతి)** :ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు ఉపయోగించుకోవాలని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మంగళవారం మగ్దమ్ నగర్ లోని ఆయన నివాస కార్యాలయం వద్ద (జి ఎల్ ఆర్ ఏ ఇండియా) వారి ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి డాక్టర్ల బృందం సమక్షంలో ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ జగన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన స్వచ్ఛంద సంస్థ వారికి, మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎక్కువ శాతం నిరుపేదల నివసించే ఇలాంటి బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం వలన ఎంతో మందికి ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ సభ్యులు, డాక్టర్ల బృందం మాట్లాడుతూ బిపి, షుగర్, టెస్టులతోపాటు వైరల్ ఫీవర్స్, దగ్గు జ్వరం, కీళ్ల నొప్పులు, గొంతు నొప్పి, తదితర రోగాలకు ఉచిత మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ డాక్టర్స్ బృందం, డాక్టర్ సంజయ్ కుమార్, డాక్టర్ సౌజన్య. స్నేహ, శివాని నాయకులు మాజీ అధ్యక్షులు రుద్రా అశోక్, మల్లేష్ గౌడ, కొలుకుల జైహింద్, వేణు యాదవ్, పాపిరెడ్డి, సిహెచ్ దాసు, ప్రభాకర్, హనుమంతు, విట్టల్ గౌడ్, రాయి రాజేష్, సునీల్ రెడ్డి, సంపత్ రెడ్డి, జై మల్లేష్, సబిత, ఉమారాణి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బృందావన్ కాలనీలో డ్రైనేజ్ సమస్యను పరిష్కరించండి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 30(ప్రజాజ్యోతి)** హయత్ నగర్, లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ రోడ్ నెంబర్ 2,3 లలో గత ఆరు సంవత్సరాలుగా తరచూ డ్రైనేజీ ఓవర్‌ఫ్లో అవుతూ మురికి నీరు ఇళ్లలోకి చేరుతుందని బృందావన్ కాలనీ అధ్యక్షులు పారందా మహేష్ అన్నారు.దీని కారణంగా కాలనీ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి, దుర్వాసనకు గురవుతూ విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లల ఆరోగ్యం దెబ్బతింటోంది.కాలనీ అసోసియేషన్ తరపున కొత్త డ్రైనేజీ లైన్ మంజూరు చేయాలని గతంలో అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి జోనల్ కమిషనర్ కి అధికారులకు అర్జీలు పెట్టుకున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే మా కాలనీకి కొత్త డ్రైనేజీ లైన్ మంజూరు చేసి, ఈ నరకయాతన నుండి విముక్తి కలిగించాలని విజ్ఞప్తి చేశారు

# అభివృద్ధి రూపురేఖలు మార్చడమే ప్రధాన సంకల్పం

సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్

టీజీఐసీసి నిధులతో సిసి రోడ్లు ప్రారంభం



**యాచారం, జూన్ 30 (ప్రజాజ్యోతి):** గ్రామం అభివృద్ధి పథంలో మరింత పురోగమించేలా వసతుల కల్పనలో గ్రామం రూపురేఖలు మార్చడమే ప్రధాన సంకల్పమని సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ చెప్పారు. తాడిపర్తిలో టి.జి.ఐ.సి మంజూరు చేసిన రూ. 6.65 కోట్ల నిధులలో భాగంగా సోమవారం సిసి రోడ్ల పనుల్ని సర్పంచ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. అన్ని వీధుల్ని అందంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నామన్నారు. వర్షాకాలం దృష్ట్యా బురద రోడ్లతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత ప్రాతిపదికన పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అన్ని ప్రధాన కూడళ్లు, అంతర్గత రహదారులను అత్యాధునిక ప్రమాణాలతో కాంక్రీట్ రోడ్లుగా మారుస్తున్నామని అన్నారు. పారిశ్రామిక ప్రాంతాల అనుసంధానతతో పాటు గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల కల్పనకు ఈ నిధుల కేటాయింపుపై ప్రజాప్రతినిధులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, హాలో గురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని నిర్వీర్యం చెయ్యోద్దు.

బీసీ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎత్తిరి భీమ్ రాజ్



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 30(ప్రజాజ్యోతి)** విద్యార్థుల ఉన్నత చదువుకు ఎంతో ఉపయోగపడుతున్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దని బీసీ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎత్తిరి భీమ్ రాజ్ కోరారు. ఈ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని పేర్కొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు కాలేజ్ బంద్ లో భాగంగా మంగళవారం హయత్ నగర్ లోని వివిధ కళాశాల బంద్ లో ఆయన పాల్గొని విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఎత్తిరి భీమ్ రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్ విజయవంతమైందన్నారు. రాష్ట్రంలో 14 లక్షల మంది బిసి, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజు బకాయిలు స్కాలర్షిప్లు 8వేల కోట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలానే కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 ని వెంటనే రద్దు చేసి ఫీజు రీయింబర్స్మెంట్ పాత విధానాన్ని పునర్ధించాలని కోరారు. ఈ కొత్త జీవో ఆచరణలో అమల్లో సాధ్యం కాదని ఏ కాలేజీ కూడా ఈ విధానాన్ని ఒప్పుకోదని, విద్యార్థులు తమ చేతి నుండి ఫీజులు కట్టలేరని పాత విధానంలో ఏమైనా లోపాలు ఉంటే సరిచేయాలని సూచించారు. అంతేకాకుండా 8వేల కోట్ల ఫీజు బకాయిలు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం 100 కోట్లు విడుదల చేయడం ద్వారా ఇవి ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తు ఉన్న విద్యార్థులపై దృష్టి సారించి ఈ సమస్యకు ముగింపు పలకాలని లేనిపక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతో పాటు బీసీ సంఘం నాయకులు మణి తదితరులు పాల్గొన్నారు.

# శిల్పకళా వేదికలో రైతు భరోసా సభకు భారీగా తరలిన రైతులు

మక్తగూడ గ్రామ సర్పంచ్ శ్రీరాములు



**కొత్తూర్ జూన్ 30 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండల పరిధిలోని మక్తగూడ గ్రామ సర్పంచ్ శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి బయలుదేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీరాములు మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించే ఈ కార్యక్రమానికి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు అందుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# కాటేదాన్ లో ఓ గోడౌన్ పై మైలార్దేవుపల్లి పోలీసుల దాడులు

అనుమతులు లేకుండా తంబాకు తయారు చేస్తున్న నిర్వాహకులు

సూపర్వైజర్ తన రామ్ అరెస్ట్

20 కిలోల తంబాకు,110 డ్రమ్ముల్లో తంబాకు, తంబాకు తయారుచేసే 2 మిషన్లు,అనార్ పేరుపై ఉన్న పెద్ద రోల్స్ సీజ్

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**రాజేంద్రనగర్, జూన్ 30 (ప్రజా జ్యోతి)** ఓ గోడౌన్లో అక్రమంగా తంబాకు, గుట్కా తయారు చేస్తున్నారన్న పక్క సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి భారీగా తంబాకు ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్న ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్ పారిశ్రామిక వాడలోని గణేష్ నగర్ లో చోటుచేసుకుంది.
మైలార్దేవుపల్లి సిఐ సత్యనారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కాటేదాంట్లోని గణేష్ నగర్ లో ఓ గోడౌన్లో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా గుట్కా, తంబాకు తయారు చేస్తున్నారని సమాచారం రావడంతో మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించడం జరిగిందని అందులో అందులో తంబాకు తయారు చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. గూడౌన్లో పనిచేస్తున్న సూపర్వైజర్ తాన రాముని అదుపులోకి తీసుకొని విచారించక ఈ గోడౌన్ సయ్యద్ జమీల్, జిత్తు మిశ్రా బేగంబజార్ కు చెందిన వారు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గోడౌన్ లో ఎలాంటి అనుమతులు లేకుండా చిన్న చిన్న ప్యాకెట్లు తంబాకు తయారుచేసి హైదరాబాద్ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో షాపులకు, పాన్ షాప్ లకు విక్రయిస్తామని సూపర్వైజర్ తెలపడం జరిగిందన్నారు. గోడౌన్ నుండి 20 కిలోల తంబాకు, అనర్ పేరు మీద ఉన్న పెద్ద రోల్స్, 110 డ్రమ్ములలో తంబాకు ముడి సరుకు (జర్దా), తంబాకు తయారు చేసే రెండు మిషన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

– సర్పంచుల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్



**తలకొండపల్లి జూన్30 (ప్రజాజ్యోతి)** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర వస్తువులైన కొబ్బరి నూనె, సబ్బులు మంగళవారం పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ...ప్రతిరోజు తెల్లవారుజామునే గ్రామ విధులను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పారిశుద్ధ కార్మికులు ఎంతో కష్టపడుతున్నారని కొనియాడారు.వారి శ్రమ వల్లే గ్రామం సస్యశ్యామలంగా ఉండగలుగుతుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్,వార్డు సభ్యులు నాయిని లక్ష్మీకాంత్ గౌడ్,తిరుమలి రవి గౌడ్,తోట మల్లేష్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మోహన్ రెడ్డి



**కొత్తూర్ జూన్ 30 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో మల్లాపూర్ గ్రామ నూతన కమిటీ వేశారు.గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మోహన్ రెడ్డి,ఉపాధ్యక్షుడిగా మామిడి రవీందర్ రెడ్డి,గౌరవ అధ్యక్షుడిగా చిర్ర రమేష్,ప్రధాన కార్యదర్శిగా చిర్ర ప్రశాంత్,కార్యదర్శిగా జోనీత్ రెడ్డి,సహ కార్యదర్శిగా పి బుచ్చిరెడ్డి,ప్రచార కార్యదర్శిగా రమేష్,కోశాధికారిగా అక్కి కిషోర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన గ్రామ అధ్యక్షుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తారని ఆయన అన్నారు.నాకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్వి గారి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల్లో విషాదాంతం.. అల్వాల్‌కు చెందిన యువకుడి అనుమానాస్పద మృతి



**అల్వాల్, జూన్ 30 ప్రజా జ్యోతి** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లారం ప్రాంతానికి చెందిన గిట్ల సాయి అఖిల్ రెడ్డి (30) స్పెయిన్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, సాయి అఖిల్ రెడ్డి మేనేజ్‌మెంట్ కోర్స్ పూర్తి చేసిన అనంతరం ఉన్నత విద్య కోసం ఎంఎస్ చదవడానికి స్పెయిన్ వెళ్లాడు. అక్కడి నుంచి వచ్చిన సమాచారం ప్రకారం, అతను ఒక భవనం పై అంతస్తు నుండి పడిపోయి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. మృతికి గల కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతుండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనలో మునిగిపోయారు. విదేశీ అధికారుల నుంచి మరిన్ని వివరాలు రావాల్సి ఉందని సమాచారం. స్థానికంగా ఈ ఘటనపై విచారం వ్యక్తమవుతోంది. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి సంబంధిత ప్రక్రియలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

# నిరుపేదలకు వరంగా మారిన సీఎం సహాయ నిధి



**తలకొండపల్లి జూన్30 (ప్రజాజ్యోతి)** సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరంగా మారిందని ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్త అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో బదునాపూర్ గ్రామ నివాసి గంగ అనిల్ తండ్రి వెంకటయ్యకి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో రూ.32,500 లబ్ధి దారుడు గంగ వెంకటయ్యకు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్టి లబ్ధి దారునికి సీఎం సహాయనిది చెక్కును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్త మాట్లాడుతూ....సీఎం సహాయ నిధి పథకం వల్ల పేదలకు ఎంతో ఆర్థిక మేలు జరుగుతుందన్నారు.వేలాదిమంది పేద మధ్యతరగతి ప్రజలకు (రోగులకు) సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేతను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఏం సి డైరెక్టర్లు మిట్టపల్లి అంజయ్య గుప్త, యం.డి. అజీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ డిగ్రీ కృష్ణ, ఆవంచ నరసింహా రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు జులపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది

# మున్సిపల్ కమిషనర్ బాలాజీ సేవలు మరువలేనివి

కొత్తూరు మున్సిపల్ కమిషనర్ బాలాజీకి ఘన వీడ్కోలు

పదవీకాలం ముగిసిన చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

శాలువాలు, పూలమాలలతో సత్కరించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్




**కొత్తూర్ జూన్ 30 (ప్రజా జ్యోతి)** మున్సిపల్ కమిషనర్ బాలాజీ సేవలు మరువలేనివని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ అన్నారు.కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ పదవీ విరమణ సందర్భంగా ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.అదే సందర్భంగా పదవీకాలం ముగించుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్‌లను టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కమిషనర్ బాలాజీ తన సేవా కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపాలిటీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని ప్రశంసించారు. అలాగే చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ తమ పదవీకాలంలో ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. వీరంతా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటరమణ కాలనీలో పర్యటించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి -- సమస్యల పరిష్కారానికి హామీ




**అల్వాల్ జూన్ 30 ప్రజా జ్యోతి** లిఅల్వాల్ వెంకటరమణ కాలనీలో నెలకొన్న పలు సమస్యలను పరిశీలించేందుకు మాజీ కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి కాలనీలో పర్యటించారు. ఆమెతో పాటు మేనేజర్ రమేష్, యాదగిరి, జార్జ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలోని డ్రైనేజీ (సీవరేజ్) సమస్యలను స్థానిక ప్రజలు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. మురుగు నీరు సరిగా ప్రవహించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అలాగే కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, అలాగే సీసీ రోడ్లు తక్షణం వేయాలని నివాసితులు విజ్ఞప్తి చేశారు. సమస్యలను స్వయంగా పరిశీలించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను ప్రాధాన్యతగా తీసుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని ఆమె పేర్కొన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇవ్వడంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్రామ అభివృద్ధి

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలం రాము

అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**యాచారం, జూన్ 30 (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడుతున్నాయని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలం రాములు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తాడిపర్తి గ్రామాభివృద్ధికి రూ. 6 కోట్ల 65 లక్షల నిధులు కేటాయించారు. నిధుల్లో భాగంగా సీసీ రోడ్ల పనులను సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్, నీలం రాములు ఇతరులు కలిసి ప్రారంభించారు. అనంతరం రాములు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్రామాల అభివృద్ధి అని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారని నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, మదర్ డైరీ డైరెక్టర్ మండలి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీరాంజనేయస్వామికి పవిత్ర కిరీట సమర్పణ

-గోపన్నపల్లి తండా ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య మహోత్సవం

-శంకరి లక్ష్మి--అనంతయ్య దంపతులను సన్మానించిన దేవస్థాన కమిటీ



**శేరిలింగంపల్లి, జూన్ 30 (ప్రజా జ్యోతి):** శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్నపల్లి తండాలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయస్వామివారి ఆలయంలో మంగళవారం పవిత్ర కిరీట సమర్పణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. శంకరి లక్ష్మి, శంకరి అనంతయ్య దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పవిత్ర కిరీటాన్ని సమర్పించగా, వేదమంత్రోచ్చారణల నడుమ ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి అందిస్తున్న సహకారాన్ని గుర్తిస్తూ శంకరి లక్ష్మి--అనంతయ్య దంపతులను దేవస్థాన కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. గోపన్నపల్లి తండాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి దాతలు, భక్తులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు, శంకరి లక్ష్మి--అనంతయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సర్వర్ డౌన్ తో హయత్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నిలిచివేత



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 30 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సాంకేతిక సమస్యల కారణంగా గత రెండు మూడు రోజులుగా సర్వర్ పని చేయకపోవడంతో ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా స్తంభించింది. సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిసర ప్రాంతాలు కస్టమర్లు లేక బోసిపోయాయి. రిజిస్ట్రేషన్ కోసం ముందస్తుగా స్లాబ్ బుక్ చేసుకున్న ప్రజలు కార్యాలయానికి చేరుకున్నప్పటికీ సర్వర్ అందుబాటులో లేకపోవడంతో తీవ్ర నిరాశతో వెనుతిరిగి వెళుతున్నారు. కొనుగోలు అమ్మకాల ఒప్పందాలు వాయిదా పడడం తద్వారా ఆర్థిక లావాదేవీలపై కూడా ప్రభావం పడుతుంది. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు వెంటనే సర్వర్ సమస్యను పరిష్కరించేందుకు సాంకేతిక నిపుణులతో సమన్వయం చేసి చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.33 వేలు ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి జూన్30 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకులు ఓర్సు శ్రీశైలం సోదరుడు ఓర్సు రాజు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ కన్నుమూశారు.ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు భారతీయ జనతా పార్టీ చంద్రధన గ్రామ శాఖ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు కలిసి ఓర్సు శ్రీశైలం కుటుంబానికి రూ.33వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బక్కి కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ...ఓర్సు రాజు కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు బీజేపీ పార్టీ తరఫున ఎల్లప్పుడూ ముందుంటామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా బీజేపీ నాయకులు,కార్యకర్తలు తమ సామాజిక బాధ్యతను చాటుతూ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో చంద్రధన గ్రామ బీజేపీ సీనియర్ నాయకులు భగవంతు,సుభాష్,మాజీ వార్డు సభ్యులు ఎద్దుల వెంకటేష్,రాజు యాదవ్,ముసలి శాంతులు,కృష్ణవేణి, కుమ్మరి శేఖర్,వాళ్లది శేఖర్,ఎరుగుమోను జంగయ్య,బోదాసు శంకర్,అయ్యప్ప చారి,నార్ల శేఖర్,కుమ్మరి మల్లేష్,మారమని మల్లేష్,మట్ట తిరుపతయ్య, ఫాలాది పాండు,నరసింహ,బజార్ల శేఖర్,అంజన్ రెడ్డి,ఆవుల వెంకటేష్,నిద్రము నరేష్,దన్నెడు రాజు,శ్రీనివాసు ,చంద్రశేఖర్ ,రావిచెట్టు కుమార్,మంగలి శీను,నాగరాజు,కుమ్మరి సురేష్,పుణ్య నాయక్ తదితరులు,అలాగే ఓర్సు శ్రీశైలం,కుమార్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

.

# పదవీ విరమణ పొందిన బషీరుద్దీన్ కు సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు





**పరిగి, జూన్ 30 (ప్రజాజ్యోతి):** రెవెన్యూ శాఖలో చైన్‌మ్యాన్ గా విధులను నిర్వహించన బషీరుద్దీన్ ను మంగళవారం పదవీ విరమణ పొందిన సందర్భంగా పట్టణంలోని ఎన్‌కే ఫంక్షన్ హాల్‌లో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ, కో-ఆప్షన్ సభ్యులు మీర్ మహేమూద్ అలీ, 13వ వార్డు కౌన్సిలర్, మీర్ తాహేర్ అలీ పూల మాలలు వేసి శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ బషీరుద్దీన్ ప్రభుత్వ సేవలో ఎంతో నిబద్ధతతో పనిచేసి ప్రజలకు విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, అంకితభావం సహచర ఉద్యోగులు అలాగే ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, స్నేహితులు, కుటుంబ సభ్యుల తోపాటు స్థానిక ప్రముఖులు పాల్గొని బషీరుద్దీన్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# దీర్ఘకాల సేవలకు ఘన సత్కారం

**- జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం పదవీ విరమణ సభ ఘనంగా**



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 30( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా తేజ ఫంక్షన్ హాల్‌లో జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన సభ నిర్వహించారు. దీర్ఘకాలం పాటు అంకితభావంతో సేవలందించిన ఆయనను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకటాచారి మాట్లాడుతూ, రాజారత్నం సేవలను కొనియాడారు. వారి క్రమశిక్షణ, నిజాయితీ, విధి నిర్వహణలో చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సహోద్యోగులు, అధికారులు తమ అనుభవాలను పంచుకుని, ఆయనతో కలిసి పనిచేసిన రోజులను స్మరించుకున్నారు. అనంతరం శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన రాజారత్నం మాట్లాడుతూ, తన సేవాకాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహోద్యోగులు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో కొనసాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శ్రీనివాస్, అదనపు డిఆర్డిఏ సత్తయ్య, డిపిఓ జయసుధ, డిపిఆర్ఓ చెన్నమ్మ, నూతన జిల్లా వ్యవసాయ అధికారి కవిత, ఏవో పర్వీన్ ఖాతూమ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌తో పాటు అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పలువురు ఆహ్వానితులు పాల్గొని రాజారత్నం కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దోమ మండల్ లో రీజినల్ రింగ్ రోడ్డు రావడం సంతోషకరం

**- బిసి నాయకుడు గోవర్ధన్ ముదిరాజ్**



**దోమ జూన్ 30 (ప్రజాజ్యోతి) :** దోమ ఎమ్మార్వో ఆదేశాల మేరకు వికారాబాద్ డిస్టిక్ లో పెద్ద ఎత్తున అయినా పూర్ గ్రామంలో రైతుల భూమి నుండి రేడియల్ రోడ్డు పోవడం జరుగుతుంది.కావున అయినా పూర్ గ్రామానికి చెందిన రైతుల అభిప్రాయం ప్రకారం అయినా పూర్ గ్రామంలో దాదాపుగా 53 ఎకరాలు కి 183 రైతులు కలరు.కావున భారీ ఎత్తున రైతులు నష్టపోతున్న కారణం గా మా యొక్క అయినాపూర్ రేడియల్ రింగ్ రోడ్ నుండి ఎగ్జిట్ కావాలని గ్రామస్తులు కోరడం జరుగుతుంది.అయినా పూర్ గ్రామంలో ఎగ్జిట్ రావడం వల్ల అక్కడ ఉన్న రైతుల భూమి వ్యాల్యూవ్ పెరిగి మార్కెట్ ధరలు పెరిగే అవకాశం ఉంటుంది దానివలన మాయొక్క గ్రామం అభివృద్ధి దశ లో ముంజ లో ఉంటుందని రైతులు యొక్క అభిప్రాయం.గ్రామస్తులకి తగిన న్యాయం జరగాలని దోమ మండలం బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకల గోవర్ధన్ అన్నారు.

# గజ్వేల్ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సిపి రష్మీ పెరుమాళ్

**సిద్దిపేట :** గజ్వేల్ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సిపి రష్మీ పెరుమాళ్ మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలో కల్పించిన సౌకర్యాలు, రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను సిపి పరిశీలించారు.అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి, కార్యాలయ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అంశాలపై సూచనలు చేశారు. పోలీస్ కార్యాలయాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటంతో పాటు, సిబ్బందికి అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.అనంతరం వార్షిక తనిఖీల్లో భాగంగా సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన సిపి. సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను సందర్శించాలని , సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సిఐ రవిరాజు కి సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ పోలీసులలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని,అదేవిధంగా సిద్దిపేట సురక్ష నేత్ర లో భాగంగా సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ

# పెన్షన్ లైఫ్ ఆథెంటికేషన్ కు చివరి తేదీ - జూలై 2.

**రంగారెడ్డి జూన్ 30 ప్రజాజ్యోతి** ఎల్.బి.నగర్ సర్కిల్ పరిధిలోని లింగోజిగూడ -- 37, చంపాపేట్ --38, కర్మన్ ఘాట్--39, బైరామల్గూడ--40, హస్తినాపురం - 41 వార్డు కార్యాలయాలలో పెన్షన్ లబ్ధిదారుల కోసం పెన్షన్ లైవ్ ఆథెంటికేషన్ కార్యక్రమం నిర్వహించబడుతోంది అని డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 02 జూలై 2026 పెన్షన్ లైవ్ ఆథెంటికేషన్ పూర్తి చేసుకోవడానికి చివరి తేదీ కావున, ఇప్పటివరకు లైవ్‌ఆథెంటికేషన్ పూర్తి చేయని అర్హులైన పెన్షన్ లబ్ధిదారులు తమకు సంబంధించిన వార్డు కార్యాలయాన్ని అవసరమైన పత్రాలతో గడువులోగా తప్పనిసరిగా సందర్శించి ఆథెంటికేషన్ పూర్తి చేసుకోవాలి అని సూచించారు. లైవ్ ఆథెంటికేషన్ పూర్తి చేయని పక్షంలో పెన్షన్ పంపిణీలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున, చివరితేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే లైవ్ ఆథెంటికేషన్ పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటరు సవరణ ప్రక్రియ కీలకం

**మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**

**మున్సిపాలిటీ ఇన్‌చార్జి, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హాజరు**



**కేశంపేట జూన్ 30 (ప్రజా జ్యోతి)** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో ఉన్న 245, 246 పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మున్సిపాలిటీ ఇన్‌చార్జి, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారుల ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లకు స్వయంగా అందజేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటు అత్యంత కీలకమని, ప్రతి పౌరుడు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఓటరు జాబితా పరిశుద్ధతను కాపాడడం ద్వారా ప్రజాస్వామ్య విలువలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, 6వ వార్డు కౌన్సిలర్ రాజు నాయక్, కిషోర్ యాదవ్, అగ్గనూర్ రవితేజ, సురేష్, పరమేశ్వర్, బీఎల్‌వోలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్‌లకు విశేష స్పందన




**హైదరాబాద్, జూన్ 30 (ప్రజా జ్యోతి) :** ఇటీవల విడుదలైన ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్‌లకు వినియోగదారుల నుంచి విశేష స్పందన లభించడంతో నోవా 2 నియో, నోవా 2 ప్రో స్మార్ట్‌ఫోన్‌ల తదుపరి విక్రయాలను నిర్వహిస్తున్నట్లు ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ సీఈవో మాధవి షేత్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ జూన్ 26న ఫ్లిప్‌కార్ట్‌లో జరిగిన తొలి విక్రయంలో ఈ రెండు మోడళ్లు పూర్తిగా అమ్ముడయ్యాయని తెలిపారు. జూన్ 22న నిర్వహించిన ఇండియాస్ గాట్ నోవా కార్యక్రమంలో గాడ్జెట్ గురు రాజీవ్ మఖాని ఆధ్వర్యంలో ఈ ఫోన్లను ఆవిష్కరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమెడియన్, యూట్యూబర్ సమయ్ రైనా, ఓపెన్ రివ్యూ ప్రోగ్రాంలో టెక్ క్రియేటర్లు, సమీక్షకులు, మీడియా ప్రతినిధులు, వినియోగదారులు పాల్గొన్నట్లు చెప్పారు. నోవా-2 నియో, నోవా-2 ప్రో ఫోన్ల తదుపరి విక్రయం జూన్ 30న మధ్యాహ్నం 12 గంటలకు ఫ్లిప్‌కార్ట్‌లో ప్రారంభం కానుందని తెలిపారు.

# బషీరుద్దిన్ కు పదవీ విరమణ ఘన సన్మానం



**పరిగి, జూన్ 30 (ప్రజాజ్యోతి):** పరిగిలోని ఎన్‌కే ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రెవెన్యూ శాఖ చైన్‌మ్యాన్ యం. డి బషీరుద్దిన్ పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వరి, డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్, ఆర్ఐ దివ్యతో పాటు రెవెన్యూ సిబ్బంది పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ, బషీరుద్దిన్ రెవెన్యూ శాఖలో ఎన్నో సంవత్సరాల పాటు నిబద్ధతతో సేవలందించి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తోపాటు, ప్రజా ప్రతినిధులు, పలు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్వంలో అవగాహన**



హైదరాబాద్ తెలంగాణ ఈగల్ సహకారంతో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో గోషామహల్ మైనారిటీ బాలికల గురుకులంలో సే నో టు డ్రగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాంపల్లి సిఐ సైదులు, యాక్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, యాక్ హైదరాబాద్ అధ్యక్షులు దేవేందర్ కొన్నె, ముందడుగు సీనియర్ జర్నలిస్ట్ రాజమామ్మద్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ యువతరం ఒక లక్ష్యం కోసం అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు సాగాలని అప్పుడు ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు. డ్రగ్స్ వల్ల ఆరోగ్యం రోజురోజుకు క్షీణించి, బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. విద్యార్థులు ఏలాంటి చెడు అలవాట్లకు లోనుకాకుండా, చెడు ఆలోచనల వారు తారసపడితే తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాణి, ముందడుగు సభ్యులు వంశీ కృష్ణ, అక్షయ్, గిరి పోతురాజు, అరుణ్ చౌహన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి సత్య లోగిలి ఫార్మ్‌హౌస్‌లో వాచ్‌మన్ ఆత్మహత్య

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మొయినాబాద్ పోలీసులు**



**మొయినాబాద్, జూన్ 30 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామ రెవెన్యూలో ఉన్న సత్య లోగిలి ఫార్మ్ హౌస్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. మెదక్ జిల్లా టేక్మల్ మండలం చంద్రు తాండాకు చెందిన లకావత్ దుర్గాబాయి, శేఖర్ దంపతుల కుమారుడు సంతోష్ (23) ఫార్మ్‌హౌస్‌లో వాచ్‌మన్‌గా విధులు నిర్వహిస్తూ ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల ప్రకారం.. సంతోష్ రెండు నెలల క్రితం తన స్వగ్రామం నుంచి యెన్కెపల్లికి వచ్చి సత్య లోగిలి ఫార్మ్ హౌస్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం తన భార్యను స్వగ్రామానికి పంపించిన అనంతరం అదే రోజు రాత్రి ఫార్మ్‌హౌస్‌లోని ఒక గదిలో పైకప్పుకు తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న మొయినాబాద్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన మొయినాబాద్ పోలీసులు ఆత్మహత్యకు గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు సేకరిస్తూ, పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసులు దర్యాప్తు కొనసాగుతోంది.

# రెయిన్బో స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

**ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్**




**మొయినాబాద్: జూన్ 30 ( ప్రజా జ్యోతి)** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మొయినాబాద్ పట్టణ కేంద్రంలో నడుస్తున్నటువంటి రెయిన్బో పాఠశాలను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా మొయినాబాద్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ మాట్లాడుతూ రెయిన్బో స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, విద్య హక్కు చట్టాన్ని తూట్లు పొడిచే మాదిరిగా పాఠశాలలో పుస్తకాలు విక్రయిస్తున్నారు. అలాగే పాఠశాలకు ఫైర్ సేఫ్టీ లేదు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూమ్స్, ప్లే గ్రౌండ్ లేదు, ఫైర్ వెహికిల్ పాఠశాల భవనం చుట్టూ తిరిగే విధంగా నిబంధన ప్రకారం ఉండాలి. బీఈడీ, డీఎడ్ శిక్షణ కలిగిన ఉపాధ్యాయులతో విద్యా బోధన జరపాలని కానీ రెయిన్బో పాఠశాలలో ఎక్కువ మంది ఉపాధ్యాయులకు బీఈడీ అర్హత లేదని అన్నారు ఉపాధ్యాయులకు అతి తక్కువ వేతనాలు ఇస్తూ వారి శ్రమను దోచుకుంటున్నా రెయిన్బో స్కూల్ పాఠశాల యాజమాన్యం 2006 విద్య హక్కు చట్ట ప్రకారం పాఠశాలలో 25% పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రెయిన్బో స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు,

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్**

**కొడిచెర్ల తాండ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పాత్లావత్ రాము**



**కొత్తూర్ జూన్ 30 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని కొడిచెర్ల తాండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో కొడిచెర్ల తాండ గ్రామ నూతన కమిటీ వేశారు.గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పాత్లావత్ రాము,ఉపాధ్యక్షుడిగా కొర్ర రెడ్యా సభావాట్ సంతోష్,గౌరవ అధ్యక్షుడిగా కొర్ర రాజు,ప్రధాన కార్యదర్శిగా విస్లావత్ భాస్కర్,కార్యదర్శిగా కే దేవేందర్,కొర్ర లాలు,సహ కార్యదర్శిగా ఎన్ మోహన్,ప్రచార కార్యదర్శిగా వి కుమార్,వి రాజు,కోశాధికారిగా వి అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన గ్రామ అధ్యక్షుడు పాత్లావత్ రాము మాట్లాడుతూ..పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తారని ఆయన అన్నారు.నాకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్,కాంగ్రెస్ నాయకులుజైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద మంగళారం భూ వివాదానికి కొత్త మలుపు

**సర్వే నెం.212 భూమిపై వివాదం మళ్లీ తెరపైకి**
**రెవెన్యూ రికార్డులు, కోర్టు తీర్పులతో భూమి యాజమాన్యంపై కొత్త చర్చ**
**1954 నుంచి 2026 వరకు యాజమాన్య మార్పులపై వివిధ పరిణామాలు**
**హైకోర్టు, క్రిమినల్ కోర్టులను ఆశ్రయించిన వారసులు విచారణలో పోలీసులు, రెవెన్యూ అధికారులు**



**మొయినాబాద్, జూన్ 30 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని పెద్ద మంగళారం గ్రామ శివారులో గల సర్వే నంబర్ 212 భూమికి సంబంధించిన వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఏడు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ భూమి యాజమాన్యంపై రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, కోర్టు తీర్పులు, తదనంతర పరిపాలనా చర్యలు ప్రస్తుతం వివాదానికి కేంద్ర బిందువుగా నిలిచాయి. అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డుల ప్రకారం 1954--55 ఫసలీలో సర్వే నెం.212లోని 15 ఎకరాల 19 గుంటల భూమి చదువు కిష్టయ్య పేరిట పట్టాదారు, ఖాస్తుదారుగా నమోదైంది. అనంతరం ఆయన మరణించడంతో కుమారుడు చదువు గండయ్య పేరిట రికార్డులు కొనసాగినట్లు తెలుస్తోంది.

చదువు గండయ్య 1986లో ఐదు ఎకరాలు, 1988లో మరో రెండు ఎకరాల 20 గుంటల భూమిని హైదరాబాద్‌కు చెందిన శ్రీ రాఘవేంద్ర కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్‌కు రిజిస్టర్డ్ దస్తావేజుల ద్వారా విక్రయించినట్లు రికార్డులు సూచిస్తున్నాయి. గండయ్య 2002లో మరణించగా, మిగిలిన 7 ఎకరాల 32 గుంటల భూమి ఆయన పేరిటనే రెవెన్యూ రికార్డుల్లో కొనసాగినట్లు సమాచారం.

తదనంతరం సొసైటీ సర్వే నంబర్లు 210, 211, 212లలోని మొత్తం 16 ఎకరాల భూమిని గొట్టిముక్కల శ్రీనివాస్ రాజ్, సురేష్ రెడ్డిలకు అగ్రిమెంట్ ఆఫ్ సేల్ ద్వారా విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. పూర్తి రిజిస్ట్రేషన్ జరగకపోవడంతో వారు 2005లో ఎల్‌బీనగర్ 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో స్పెసిఫిక్ పర్ఫార్మెన్స్ దావా దాఖలు చేయగా, 2007లో వారికి అనుకూలంగా తీర్పు వెలువడింది. ఆ తీర్పు అమలు నేపథ్యంలో 2011 జనవరి 18న కోర్టు ఆదేశాల మేరకు సర్వే నంబర్లు 210, 211, 212లలోని 16 ఎకరాల భూమి గొట్టిముక్కల శ్రీనివాస్ రాజ్, సురేష్ రెడ్డిల పేరిట రిజిస్ట్రేషన్ జరిగినట్లు సమాచారం. అయితే 2025లో సర్వే నెం.212లోని మిగులు ఆరు ఎకరాల భూమిని తమ పేరిట నమోదు చేయాలని ఆర్‌డీఓకు దరఖాస్తు చేయడం కొత్త వివాదానికి దారితీసింది. విచారణ కోసం దరఖాస్తు తహసీల్దార్‌కు పంపించగా, చదువు గండయ్య వారసులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి సంబంధం లేని దావా ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని లీగల్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ 2026 ఫిబ్రవరిలో ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డుల్లో మార్పులు జరిగినట్లు ఆరోపిస్తూ గండయ్య కుటుంబ సభ్యులు హైకోర్టుతో పాటు రాజేంద్రనగర్ కోర్టును ఆశ్రయించారు. చీటింగ్, మోసం ఆరోపణలతో ప్రైవేట్ క్రిమినల్ కేసు కూడా దాఖలు చేసినట్లు సమాచారం.

ప్రస్తుతం ఈ వ్యవహారం మొయినాబాద్ పోలీసులు, రెవెన్యూ అధికారులు మరియు సంబంధిత న్యాయస్థానాల పరిధిలో విచారణలో ఉంది. అధికారిక దర్యాప్తు, న్యాయస్థానాల తుది తీర్పుల అనంతరం భూమి యాజమాన్యంపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన కృష్ణకుమార్

**సిరిగిరిపేట పాఠశాలలో ఘనంగా పదవి విరమణ వేడుకలు**
**కృష్ణ కుమార్ దంపతులిద్దరికీ మెమొంటోను అందజేసిన పిఆర్టియు సంఘం**
**పదవి విరమణ ఉద్యోగానికి ఓ మైలురాయి**
**పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్ రామ్ రెడ్డి**





**తాండూరు జూన్ 30 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సిరిగిరిపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కృష్ణ కుమార్ పదవి విరమణ వేడుకలు పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం రోజు స్థానిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవీ విరమణ వేడుకలలో పలువురు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ వృత్తి లో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. తొలినాలలో సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టిన కృష్ణకుమార్ ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన నాటి నుండి ఎంతోమంది విద్యార్థులకు లెక్కల పై ఉన్న భయాన్ని తీసివేసే విధంగా బోధన విధానాన్ని కొనసాగించారని చెప్పారు. ఈ సందర్భంగా పిఆర్ టియు జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఒక్క మైలు రాయిగా ఉద్యోగ జీవితం కొనసాగుతుందన్నారు. విద్యార్థుల్లో కూడా ఆయన చూపిన ఆదరణ పట్ల ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరారని గుర్తు చేశారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయ వృత్తిలో విధుల్లో ఉన్న అన్నివేళల్లో కూడా సమయపాలన పాటిస్తూ విద్యార్థుల్లో క్రమశిక్షణ భావాన్ని పెంపొందించే విధంగా పనిచేశారని పలువురు ప్రశంసించారు. పదవి విరమణ పొంది చివరి రోజు నాటికి కూడా ఉద్యోగరీత్యా విధులు నిర్వహించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు మండల అధ్యక్షుడు జొన్నల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి పట్లో ళ్ల పురుషోత్తం రెడ్డి,జిహెచ్ఎం లు వైద్యానాథ్, విజయ భాస్కర్ రెడ్డి, రామ్ నర్సిరెడ్డి,జినుగుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగప్ప, స్థానిక ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి, మల్కాపూర్ హెచ్ఎం బాబ్యా నాయక్,సీనియర్ ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి,శ్రీనివాస్, రవీందర్, నారాయణ గౌడ్, స్థానిక ఉపాధ్యాయ బృందం మహిళా ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**-పట్టణంలోని వేదిక్ విశిష్ట పాఠశాలలో విద్యార్థులతో మాస్ పోలింగ్!**
**-ఎన్నికల నిర్వహణ ఓటు హక్కు పై అవగాహన కల్పించిన**
**-పాఠశాల ప్రిన్సిపాల్ జె నాగభూషన్**



**తాండూరు జూన్ 30 ప్రజా జ్యోతి :-** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వినియోగం ప్రత్యేక సాంద్రిత సవరణ సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ ) కార్యక్రమంలో భాగంగా తాండూరు పట్టణంలోని వేదిక్ విశిష్ట పాఠశాలలో ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు మాస్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ నాగభూషణం మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘశీ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సాంద్రిత ఓటర్ల జాబితా సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా వేదిక్ విశిష్ట ది స్కూల్ లో విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియపై ప్రత్యక్ష అవగాహన కోసం విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలకు ప్రతిరూపంగా (మోక్ ఎలక్షన్ ) కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించడం జరిగిందన్నారు. నేటి భావి విద్యార్థులే భారత పౌరులైన పాఠశాల స్థాయి నుంచే ఓటు హక్కు ప్రాదాన్యతను, ప్రజాస్వామ్య విలువలను తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ ఎన్నికలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జె . నాగభూషన్ తెలిపారు.

ఎన్నికల ప్రక్రియముఖ్యంశాలు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ విద్యార్థి ప్రతినితుల పదవుల కోసం ఆసక్తి గల విద్యార్థుల నుంచి నామినేషన్లను స్వీకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. ఎన్నికల ప్రచారం అభ్యర్థులు తమ స్నేహితుల మద్దతు కోసం క్రమశిక్షణతో కూడిన ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే చివరి ఘటం ముగిసిన తదుపరి పోలింగ్ కేంద్రం ఏర్పాటు పాఠశాలలో అసలు పోలింగ్ కేంద్రాన్ని తలపించేలా బూత్, బ్యాలెట్ బాక్స్ లు డమ్మీ, బ్యాలెట్ పేపర్,ఈవీఎం లను ఏర్పాటు చేశామని చెప్పారు. ఓటింగ్ ప్రక్రియ విద్యార్థులందరు లైన్లలో నిలబడి క్రమపద్దతిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, ఓటు వేసిన విద్యార్థుల వేలికి సిరా గుర్తును కూడా పెట్టారు. కౌంటింగ్ ఫలితాల వెల్లడి పోలింగ్ ముగిసిన అనంతరం ఉపాధ్యాయుల సమక్షంలో ఓట్ల లెక్కింపు చేపట్టి, విజేతలను ప్రకటించడం ఓ పండగ వాతావరణంలా కనిపించిందన్నారు.

ఈ వినూత్న కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఓటు వేసే విధానం, పోలింగ్ బూత్ లో జరిగే ప్రక్రియ ఓటు యొక్క విలువ పై పూర్తి అవగాహన లభించిందని, వేదిక్ విశిష్ట పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్నికల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకో న్యాయం పెద్దలకోన్యాయమా!

**-హత్యాయత్నం చేసిన నిందితుల అరెస్టులో జాప్యమెందుకు**
**-బాధితుడికి న్యాయం చేయాలి**
**-తాండూర్ డిఎస్పి కి వినతి పత్రం అందజేసిన ప్రజా సంఘాలు**



**?పెద్దేముల్ జూన్ 30 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో రాంప్రసాద్ ముదిరాజ్ అనే వ్యక్తిపై జరిగిన కిడ్నప్, హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితురాలు శోభారాణిని పోలీసులు అరెస్టు చేసి మిగతా నిందులను ఎందుకు అరెస్ట్ చేయలేదని తాండూరు డీఎస్పీని కోరారు. మంగళవారం రోజు తాండూరు డిఎస్పి కార్యాలయానికి వెళ్లిన సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు పెద్దేముల్ మండల కేంద్రంలో జరిగిన హత్యాయత్నం కేసులో తీవ్ర గాయాలకు గురైన రాంప్రసాద్ కు న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించామని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహాబ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కే. చంద్రయ్య, తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి తాండూరు నియోజకవర్గ ఇంచార్జి, కురువ సంఘ అధ్యక్షులు బాలయ్య, లు మాట్లాడుతూ హత్యాయత్నము కేసులో మిగతా నిందితులను కూడా తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన నిందితురాలు శోభారాణి అరెస్టు చేసి మిగతా నేరస్తులను ఎందుకు తప్పించాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఈ కేసులో భాగస్వాములైన ఇతర నిందితులను కూడ వెంటనే అరెస్టు చేసి చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. ఈ దారుణమైన కిడ్నప్ కు ఉపయోగించిన మూడు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.?రాజకీయ ఒత్తిళ్లకు చెక్ పెట్టి న్యాయం చేయల న్నారు. కేసును నీరుగార్చేందుకు అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలను పోలీసులు నివారించాలని కోరారు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని అన్నారు. హత్యాయత్నానికి?సూత్రధారులుగా ఉన్న అసలైన కుట్రదారులను గుర్తించి, వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. నిందితులను అరెస్టు చేసి బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి -- మండల విద్యాధికారి నర్సింలు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు ఎస్తేరు పదవీ విరమణ సందర్భంగా ఘన వీడ్కోలు.



**మోమిన్ పేట్ జూన్(30) (ప్రజా జ్యోతి )** ప్రభుత్వ ఉద్యోగిగా ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికీ పదవీ విరమణ అనేది తప్పనిసరి ప్రక్రియేనని, అయితే ఉద్యోగ జీవితంలో ప్రజలకు అందించిన సేవలు, సంపాదించుకున్న మంచి పేరు మాత్రమే శాశ్వతంగా నిలిచిపోతాయని మండల విద్యాధికారి నర్సింలు పేర్కొన్నారు. మంగళవారం మోమిన్‌పేట మండల కేంద్రంలోనిప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు ఎస్తేరు పదవీ విరమణ సందర్భంగా మంగళవారం ఏ జే ఆర్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్తేరు ఉపాధ్యాయ వృత్తిని సేవాభావంతో నిర్వహిస్తూ వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారని కొనియాడారు. క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీ, విద్యార్థుల పట్ల మమకారం ఆమెను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా నిలబెట్టాయని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఆమె చేసిన సేవలు నేటి యువ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సేవాభావానికి ఎప్పుడూ విరామం ఉండదని ఆయన అన్నారు. సమాజానికి అవసరమైన చోట తన అనుభవాన్ని పంచుకుంటూ ముందుకు సాగాలని ఎస్తేరుకు సూచించారు. ఉద్యోగ కాలంలో ఆమెతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరూ ఆమెను మంచి ఉపాధ్యాయురాలిగా, మంచి వ్యక్తిగా గుర్తుంచుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ, ఎస్తేరు విద్యా రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన ఆమెకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడం గర్వకారణమని అన్నారు. ఆమె సేవలను ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి పి ఆర్ టి యు ఎస్ సి టి ఏ టి ఎస్ యు టి ఎఫ్ టి యు టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com